

# బ్రేక్ కే బాద్

ఎలక్ట్రాన్

**తపశ్శక్తితో మహామునులు మనోదర్పణంలో, మంత్రతంత్రబలాలతో మాంత్రికులూ,** తాంత్రికులూ మాయాదర్పణంలో దూరదర్శనం చేసేవారంటే నమ్మడం కష్టం కానీ, ఆ దూరదర్శనమనేది సాధ్యమని ఇరవయ్యో శతాబ్దం యంత్రబలంతో సాధించింది. దృశ్యాన్నీ, ధ్వనినీ మేళవించుకుని విద్యుదయస్కాంత తరంగాలు మానవనిర్మిత అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న ఉపగ్రహాల ద్వారా లిప్తకాలంలో విశ్వమంతా వ్యాపించి, బెంగుళూరులో జరిగిన అందాల పోటీని బ్రెజిల్‌లోనూ, అమెరికా అట్లాంటాలో జరిగిన ఒలింపిక్ క్రీడోత్సవాలను ఆలమూరులోనూ. లోక్‌సభలో గొంతుకలు చించుకుని గంతులు వేసే మన ప్రజాప్రతినిధుల లాస్యాల్ని ప్రజలందరూ కనువిందుగానూ చూసేందుకు ఉపయోగపడ్డాయి. హిందూదేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఎక్కడుందో తెలియని పరిస్థితిలో, తుఫాను బీభత్సంలో తూర్పు గోదావరి జిల్లా తుడుచుకుపోయినప్పుడు, మిగిలిన ఆంధ్రరాష్ట్రమూ, అది ఉన్న భారతదేశమూ గొడ్డుపోయినట్టుగా ఆత్మగౌరవం చంపుకుని, అంతర్జాతీయ సహాయంకోసం ఎలుగెత్తి ఆక్రందనలు చేసినప్పుడు కాకినాడ కూడా ఎక్కడుందో యావత్ప్రపంచానికీ తెలిసిందంటే కారణం ఈ దూరదర్శనమే కదా! మానవ మేధాశక్తికీ, ప్రగతికీ మచ్చుగా నిలిచిన ఈ 'టివి' అనే యంత్రసాధనం మనుషుల జీవితంలో ఒక భాగంగా అతుక్కుపోయి సమాజం మీద అనేక రకాలైన ప్రభావాల్ని తీసుకొస్తోంది. వీటిలో మంచీ, చెడూ ఉన్నాయి.

మహారాజా కళాశాలలో ఎం.ఏ. చదువుతున్న శకుంతల తండ్రి రాజశేఖరం, మన దేశపు దూరదర్శన్ కార్యక్రమాలతో విసుగెత్తి, కేబుల్ కనెక్షన్ తీసుకోవడంతో వాళ్ల రంగుల టివి మరింత దర్జాగా వెలిగిపోసాగింది. ముఖ్యమైన వేళలైన ఉదయ సాయంసమయాలకోసం ప్రదర్శనకర్తలూ, ప్రకటనదారులూ పోటీపడ్డట్లుగా వేర్వేరు ఛానెల్స్‌లో ఒకే సమయంలో వచ్చే తమకిష్టమైన ప్రసారాలు చూడటానికి ఆ ఇంటి నలుగురు సంతానం, ఇద్దరు తల్లిదండ్రులు- వెరసి ఆరుగురు ప్రతినిత్యం పోట్లాడుకోవడం మొదలుపెట్టారు.

ఓ శనివారం మధ్యాహ్నం భోజనాల బల్ల దగ్గర నెమ్మదిగా ఈ సమస్యను కూలంకషంగా చర్చించి, వంతులవారీగా తమకిష్టమైన కార్యక్రమాలను చూడటంకోసం ఓ ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, శకుంతల ప్రయత్నించింది.

"ఉదయం పది నుంచి సాయంత్రం అయిదింటివరకూ టివీమీద సర్వాధికారాలూ నీవే! అయిదయింతర్వాత కూడా దాని కడ్డంగా కూర్చోవడం నీకు భావ్యం కాదమ్మా!" అంది శకుంతల తల్లితో.

"జన్మజన్మంతా వంటింట్లోనే గడిచిపోతోంది. అది చాలక మధ్యాహ్నసమయంలో వచ్చే ఆ వంట కార్యక్రమాలూ, పంట కార్యక్రమాలూ పదే పదే ప్రతిరోజూ వచ్చే అవే సినిమా పాటలూ, పాత డొక్కు సినిమాలూ, శుభ్రంగా వచ్చే నిద్రనాపుకుని చూడమనడం ఏమంత న్యాయం?" అంది సుశీల అన్నం గిన్నె శకుంతల వైపు తోస్తూ.

"నువ్వలా అంటావు కానీ, కొత్త వంటకాల్ని, మంచి వంటకాల్ని ఎలా చెయ్యాలో చూసి నేర్చుకోవచ్చు!" అంది శకుంతల ఆలోచించకుండా.

"అవును సుశీలా! శకుంతల చెప్పింది నిజమే!' అన్నాడు రాజశేఖరం కూడా కాస్త అనాలోచితంగా.

సుశీల విరుచుకుపడింది-"ఇప్పుడు నేను చేస్తున్న వంటలకేం తక్కువొచ్చిందనీ? ఎటొచ్చీ వండే స్టీలు పాత్రలూ, తినే కంచాలూ కంటికింపుగా లేవు. అందుకని 'టెఫ్లాన్ కోటెడ్' వంట పాత్రలూ, 'బోన్ చైనా' డిన్నర్ సెట్లూ కొని పారేస్తే ఉప్పూ, కారం లేకుండా, వంకాయ పులుసు పచ్చడి చేసినా కలర్ టివిలోనూ, కలర్

కూతురు శకుంతల్ని సమర్థించినందుకు రాజశేఖరం నాలిక్కొరుక్కున్నాడు.

"అది కాదమ్మా, నువ్వు చేసే వంటలు బాగా లేవని కాదు అక్క ఉద్దేశ్యం. నీకు తెలియని వంటలు నేర్చుకోవచ్చని!" అంది చెల్లెలు వసంత.

"ఇద్దరు మనుషులకింత ఉప్మా కూడా కలియబెట్టడం చేతకాని మీ రిద్దరూ కాలేజీలు మానేసి, ఆ టివి ముందర కూర్చుని చైనా వంటలు నేర్చుకుంటారో, జర్మనీ వంటలు నేర్చుకుంటారో నేర్చుకోండి! రేపు మిమ్మల్ని కట్టుకున్నవాళ్లు చేతులు కాల్చుకోవలసివస్తే, వాళ్ల తిట్టుకునేది మిమ్మల్ని కాదు. కని, పెంచిన నన్ను!" సుశీల వ్యంగ్యంగా అంది.

"అనవసరంగా నీకు కోపమొచ్చేస్తోంది. నువ్వు కొత్త వంటకాలు చూసి నేర్చుకుంటే, కొత్తా పాతా ... అన్ని వంటల్నీ నీ దగ్గర్నుండి అక్కా, నేనూ వచ్చే వేసవి సెలవుల్లో నేర్చుకోవడం ఎంత సేపు?" వసంత తల్లివైపు చూస్తూ కాస్త బెదురు బెదురుగానే అంది.

"తలలమీద తెల్ల టోపీలు పెట్టుకుని విదేశీ పాకప్రవీణులూ, మన దేశపు నక్షత్రాల హోటళ్లలో పనిచేసే నలభీములూ, చేసి చూపించే వంటకాల్లో వాడే దినుసులు కాకినాడ మార్కెట్లో ఎక్కడ దొరుకుతాయో వెదికి తీసుకొస్తే, ఆ వెధవ పీనుగు వంటల్ని చెయ్యడం ఎంతసేపు? చద్దన్నంలో మాగాయి కలుపుకుని, నువ్వుల నూనె వేసుకుని, పచ్చి ఉల్లిపాయ ముక్కతో తినడంలో ఉన్న రుచి మీకు నచ్చకపోతే, గడ్డపెరుగులో మాగాయ టెంక నానేసి, చక్రకేళి అరటి పళ్లని పిసికి, ముద్దచేసి అందులో పడేసి, 'స్వీట్ అండ్ సౌర్ యోగర్ట్' అని బల్లమీద తగలెడతాను. అందులో పచ్చి బ్రెడ్ ముంచుకుని బ్రేక్‌ఫాస్టు చేసి, కాలేజీకి దయచెయ్యండి! లేకపోతే నేను చేసే వంటలకేం తక్కువొచ్చిందనో ఈ ఇద్దరప్పచెల్లెళ్లకీ! చేతనైతే చేసిపెట్టండి, తీరుబడిగా కూర్చుని నేనూ తింటాను!" అంది సుశీల కోపంగా. తల్లికి అంత కోపం రావడం చూసి శకుంతలా, వసంతా కాస్త విస్తుపోయారు.

"అమ్మా! మొదటిసారిగా వీళ్లిద్దరి గురించీ ఉన్నమాటన్నావ్!" అన్నాడు - అవకాశం కోసం ఎదురుచూస్తున్న శకుంతల మొదటి తమ్ముడు మురళి.

"ఆడపిల్లలా డేరింగ్ టెన్నిస్ కూడా ఆడలేని మొహానివి, ఇరవై నాలుగ్గంటలూ స్పోర్ట్స్ ఛానెల్ చూస్తూ కూర్చుంటే, టెన్నిస్సూ, క్రికెట్టూ ఆడ్డం రాదోయ్, మెకానికల్ ఇంజనీరింగ్ చదివే విద్యార్థీ! క్లాసులయిన తర్వాత ప్లే గ్రౌండ్‌లో కాస్త కాలూ, చెయ్యీ కదిపితే ఆటా వస్తుంది, కాస్త మగతనమూ అనిపించుకుంటుంది!" చురకలు వేసింది శకుంతల.

"అక్క తనకి మీరు వెదకబోయే వరుడికుండవలసిన లక్షణాలూ, అర్హతలూ పరోక్షంగా చెబుతోంది నాన్నగారూ! రాబోయే బావగారికి ఆటల్లో ప్రవేశముండాలి!" అంది వసంత సన్నాయి నొక్కులు నొక్కుతూ.

"అందరూ పల్లకీ ఎక్కితే మోసేవాళ్లెవరుంటారు? ఆటల మీద అభిరుచి ఉన్నవాళ్లు ఆడాలని ఎక్కడా లేదు, తిండి తింటున్నా వంట రానట్టుగా! లేకపోతే ఆటలమీద అభిమానం కొద్దీ ప్రత్యక్షంగా చూస్తే వేలాది ప్రేక్షకులూ, పరోక్షంగా బుల్లితెరమీద చూసే లక్షలాది జనాలూ వెర్రివెధవలన్నమాట!" అన్నాడు మురళి.

మురళి అన్న మాటల్లోని లొసుగుని పట్టుకుని, వెంటనే అంటించింది శకుంతల-"అన్నమాటేం ఖర్మ? ఉన్నమాటే!"

ఒక్కసారిగా ఖంగుతిని, మురళి వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు.

శకుంతల గర్వంగా చూస్తూ అంది- "కారణాలేమిటో చెబుతా విను, తెలివితక్కువ మొహమా! ఇదివరకు టెస్ట్ మాచ్‌లు జరిగినప్పుడు ఊళ్లోని ప్రేక్షకుల సంగతటుంచి, మిగిలిన దేశ ప్రజలు పోకెట్ ట్రాన్సిస్టర్లు పక్కన పెట్టుకుని, వాళ్ల చేసే ఉద్యోగాల్ని కాస్త కాకపోతే కాస్తయినా ఆఫీసుల్లో వెలగబెట్టేవారు. ఇప్పుడో? ఊళ్లోని ప్రేక్షకుల సంఖ్య అలానే ఉండగా, దేశంలోని లక్షలాది విద్యార్థులూ, ఉద్యోగులూ క్లాసులూ ఆఫీసులూ ఎగ్గొట్టి టీవీ ముందర తిష్టేసుకుని కూర్చుని, ఉత్పత్తిని దెబ్బతీసి, దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు!"

"మరి ఆ ప్రేక్షకుల్లో ఉన్న ఆడజనాభా సంగతేమిటంటావ్? సరే, ఆటలు చూసే మాకు ఆటలు రావంటున్నావు. అడ్డమైన పాటల కార్యక్రమాల్నీ చూసే మీకు పాటలు పాడటం వచ్చినట్లు?!" అన్నాడు శకుంతల రెండో తమ్ముడు కుమార్.

"పాటలు పాడటం కాకపోతేనేం? అంత్యాక్షరి కార్యక్రమాలకోసం పనికిరాని పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నారు!" అన్నాడు మురళి.

"అక్కడికి నువ్వేదో సిద్ధార్థ బసు ప్రశ్నావళిలో స్థితప్రజ్ఞుడవైనట్టు! మీ ఇంజనీరింగు కాలేజీ నుంచి ఒక్కరు కూడా మొదటి మెట్టు ఎక్కలేకపోయారు! కబుర్లు చెబుతున్నావ్!" అంది శకుంతల హేళనగా.

"నాసిరకం పందాల్లో పాల్గొని బహుమతులు పొందేకన్నా, వాసితో కూడిన పోటీల్లో ఓడిపోవడం .



## భగవంతుని కృప

'తెనాలి రామకృష్ణ' టెలీ సీరియల్‌తో ప్రేక్షకలోకానికి పరిచయం అయిన అశోక్‌కుమార్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు చక్కని నటుడుగా రూపు దిద్దుకున్నాడు. పరిశ్రమలో పలువురు గుర్తించేస్థాయికి ఎదిగాడు.

చిత్రపరిశ్రమనుండి ఆశించిన ఆదరణ వచ్చినా, రాకపోయినా బుల్లితెర అశోక్‌కుమార్‌ను బాగా ఆదరించిదనే చెప్పాలి. ముఖ్యంగా ఈమధ్యకాలంలో విజయవంతమైన సీరియల్‌గా పేరుతెచ్చుకున్న 'సాయిశరణం'లో మహల్సాపతి పాత్ర తాజాగా నిర్మాణంలో ఉన్న 'శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి' సీరియల్‌లో సిద్దప్ప పాత్రని పోషిస్తున్నాడు. రెండు మెగా సీరియల్స్‌లోనూ అత్యంత ప్రధాన్యతగల పాత్రలు నిర్వహించడం కేవలం భగవంతుని కృప నాకు పాత్రమైంది కాబట్టి చేస్తున్నాను" అంటాడు . నిజమే....నటనే అయినా, ఫలానాపాత్ర అనిపించుకునే అరుదైన పాత్రలివి!

-ఐ.ఆర్.

మెరుగు!"

"అందుకనే నాకూ, వసంతకూ అంత్యాక్షరి కార్యక్రమంలో రేమాండ్ కంపెనీ వాళ్లిచ్చిన బట్టలతో, సిగ్గు లేకుండా మీరిద్దరూ షర్టూ, పాంట్లూ కుట్టించుకున్నారు!"

"ప్రకటనలు చేసే కంపెనీలు తమ ప్రాయోజిత కార్యక్రమాల్లో తాము తయారుచేసే వస్తువుల్ని 'గిఫ్ట్ హేంపర్స్' అనగా... బహుమతుల బుట్టల్లో పెట్టి ఇస్తాయి. కానీ ఆ ఇచ్చే వస్తువులు బహుమతి గ్రహీతలకి పనికొస్తాయో లేవో చూడవు! ఆ రోజున మొదటి బహుమతి గెల్చుకున్న మీ ఆడాళ్ల జంటకి మగాళ్లకి పనికొచ్చే గుడ్డలూ, రెండో బహుమతి గెలుచుకున్న మగాళ్ల జంటకి 'టిప్స్ అండ్ టోస్' కంపెనీ వాళ్ల మేకప్ సెట్లూ ఇచ్చారు! 'ఇవి మేమేం చేసుకోవాలి?' అని వాళ్ల మొహాన్న కొట్టే ధైర్యం లేక, మీరు మా మొహాన కొడితే తీసుకున్నాం కానీ, మొహంవాచి కాదు!"

"అన్నయ్యా! మనం వాటినసలు తీసుకోకుండా ఉండాల్సింది. వీళ్లిద్దరికీ పెళ్లిళ్లయినప్పుడు కాశీయాత్రలు చేసే బావగార్లకీ, గడ్డాల కింద బెల్లంముక్క పెట్టి ఇవ్వడానికీ పనికొచ్చేవి!" అన్నాడు కుమార్.

"అవున్రా, చిట్టితండ్రీ! ఖర్చు తక్కువతో ఇంటి ఆడపడుచుల్ని వదిలించుకోవడానికి ఇప్పట్నుంచే వెధవ ఆలోచనలూ, నువ్వూనూ!"

"అక్కా! సంభాషణ అడ్డదారి పడుతోంది. బ్రేక్ వేసి బండిని వెనక్కి తిప్పి టీవీ దారిలోకి మళ్లించాలి. టీవీ టైమ్‌ని ఎలా మనం విభజించుకోవాలో, ఈ భోజనాల బల్ల దగ్గర్నుంచి లేచేలోగా తేలిపోవాలి!" అంది వసంత, తమ ధ్యేయాన్ని గుర్తుచేస్తూ.

"మీ వాదాలను కట్టిపెట్టి ముందుగా భోజనాలు కానివ్వండి! పనిమనిషి పొద్దున వచ్చినప్పుడు హెచ్చరించి మరీ వెళ్లింది-ముఖ్యమంత్రి మావగారు నటించిన పాతకాలపు సినిమా 'చండీరాణి' మాటినీ ఆటకి వెడుతోందట! అంట్లు పడేయడం ఆలస్యమైతే, ఒంటిగంటన్నర దాటింతర్వాత అరక్షణం కూడా ఆగనంది. సాయంత్రం రానంది. ఈ అంట్లన్నీ నేనే తోముకుని ఏడవాలి, మీరిలా భోజనాల దగ్గర పెంట పెట్టుకుని కూర్చుంటే!" అంది సుశీల.

"అమ్మా! ఏదో అంటావు కానీ, అక్కయ్యలిద్దర్నీ పాడు చేసింది నువ్వే! వంట చెయ్యడం ఎలానూ రాదు, కాస్త అంట్లయినా తోమమను! నువ్వసలు ప్రతి శనాదివారాలూ పనిమినిషికి సెలవిచ్చేసి, ఆమె, నువ్వూ కలిసి ఏదైనా సినిమాకి చెక్కేయ్యండి!" అన్నాడు కుమార్.

"ఈరోజున అవసరమొస్తే దగ్గరుండి మీ ఇద్దరిచేతా అంట్లు తోమిస్తాం కానీ, ఈ సంభాషణలకు బ్రేక్ లేకుండా ఏదో ఒప్పందానికి వచ్చితీరాలి!" అంది శకుంతల పట్టుదలగా.

"అక్కా! నువ్విప్పుడు వాడిన పదం 'బ్రేక్'కీ, వసంతక్క ఇందాక వాడిన 'బ్రేక్' అన్న పదానికీ తేడా తెలుసా?" అన్నాడు కుమార్.

"అవునోయ్! నువ్వు నాకు ఇంగ్లీషు నేర్పడం మొదలుపెట్టు!" అంది శకుంతల పక్కనే కూర్చున్న కుమార్ నెత్తిమీద ఎంగిలిచేత్తో మొట్టికాయ మొడుతూ.

" 'ఆఫ్టర్ ది బ్రేక్' అనే చిన్న వాక్యం ఆంగ్ల ప్రసారాల్లో, కార్యక్రమాల మధ్య ప్రకటనల నిమిత్తమై అంతరాయం కలిగించేటప్పుడు వాడతారు. ఎం. టివి ధర్మమా అంటూ, రూబీ భాటియా 'బ్రేక్ కే బాద్' అంటూ 'బి.పి.ఎల్.ఓయ్' ప్రోగ్రామ్‌లో విపరీతంగా విజృంభించింది. ఇంగ్లీషు, హిందీ భాషాభేదం లేకుండా అన్ని కార్యక్రమాల్లోనూ వార్తలు చదివే వ్యక్తులు మొదలు నడిపించే వి.జె.లు... అంటే సారథుల వరకూ ఈ 'బ్రేక్ కే బాద్!' అనే చిన్న వాక్యాన్ని ఇష్టమొచ్చినట్టు ఉచ్చరిస్తూ, అష్టవంకర్లు తిరిగిపోతున్న తీరు చూస్తుంటే తన్నబుద్దేస్తోంది! మిగిలిన భారతీయ భాషాప్రసారాల్లో కూడా 'బ్రేక్ కే బాద్' అన్నది వారి భాషానుగుణంగా వాడుకుంటున్నారు. తెలుగులో బ్రేక్ తర్వాత అని ఏడ్చే బదులు, కాస్త విరామం తర్వాత అంటే వి.జె.లు వాళ్ల పరువు పోతుందన్నట్టుగా కనబడుతున్నారు. మరో సంగతి-సంగీత సమ్రాట్టులు బాలమురళీకృష్ణ, భీమ్‌సేన్ జోషి 'టి.వి.ఎస్. సరిగమ' 'సోనూ నిగమ్' దగ్గర శిష్యరికం చేసి, 'బ్రేక్ కే బాద్' అనే ఒక చరణం కృతిని రాగమాలికలో నేర్చుకోవాలి!" అన్నాడు మురళి.

"నీ విశ్లేషణానైపుణ్యానికి సంతోషించాం కానీ, కావాలని మాటలు దాటేస్తున్నావు. మనం టీవీ ప్రోగ్రాములూ, ఛానెల్సూ వంతులవారీగా చూడాల్సిందే! వారంలోని ఏడు రోజుల్నీ మేమిద్దరం ఒకటీ, మీరిద్దరూ ఒకటీ, అమ్మానాన్నలు చెరొకటీ-మొత్తం నాలుగు విభజనలు చేసుకోవాలి!" అంది శకుంతల.


నిజానికి ఆఫీసు వ్యవహారాలతో తల వాచిపోయిన రాజశేఖరానికి వాళ్లయిదుగురి వాదోపవాదాలు సరదా కలిగించాయి. కానీ చిలికి చిలికి గాలివానవుతుందని రాజశేఖరం అందర్నీ మందలించాడు-"తెలియకపోయి కేబుల్ కనెక్షన్ వేయించాను. మీ రిలా వాదులాడుకుంటే అసలు టీవీనే అటకెక్కించేస్తాను! ముందు భోజనాలు కానివ్వండి!"

భోజనాలు కానిచ్చి, వాళ్లు నలుగురూ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో జరుగుతున్న ఎగ్జిబిషన్ చూడటానికి వెళ్లారు. పనులన్నీ కానిచ్చుకుని సుశీల, హాల్లో కూర్చుని ఆఫీసు ఫైళ్లు చూసుకుంటున్న రాజశేఖరం ఎదురుగా కూర్చుని అంది-"కోరి తలనొప్పి తెచ్చుకున్నారు! చూడండి, వాళ్లెలా గొడవపెడుతున్నారో?"

"రోజల్లా ఒక్కర్తివీ ఇంట్లో ఉంటావ్. నీకు కాలక్షేపం అవుతుందని పెట్టించాను. కానీ అన్ని ఛానెల్స్‌లోనూ ఆసక్తికరమైన కార్యక్రమాలు ఒకే టైమ్ స్లాట్‌లో రావడం వల్ల గొడవలు మొదలయ్యాయి!" అన్నాడు రాజశేఖరం.

"పిల్లల చదువులు పాడవుతాయేమోనని భయంగా ఉంది."

"మనవాళ్లు టీవీకి బానిసలై చదువులు పాడుచేసుకునేంత బలహీనులు కాదని నా నమ్మకం. మనింట్లో మరీ కట్టడి చేస్తే పొరుగిళ్లకి



పోయి చూస్తారు. ఇంట్లో టీవీ పెట్టుకుని ఇతరుల ఇళ్లమీదకి వాళ్లని తోలడం మంచిది కాదు. అది మనకి బాగుండదు!"

"అలా అంటూ కూర్చుంటే అర్ధరాత్రి వచ్చే ఎర్రరంగు అష్టభుజంలో పద్దెనిమిది మార్కు సినిమాలకి అలవాటు పడిపోతారు. అది మంచిది కాదు!"

"ద్వంద్వార్థాల మాటలతోనూ, అసభ్యకరమైన నృత్యప్రదర్శనలతోనూ మనదేశంలోని సినిమాలెంత దరిద్రంగా ఉంటున్నాయి! వీటికన్నా ఇంగ్లీషు సినిమాలే నయమేమో!"

"సినిమా హాల్లో ఎవరిమటుకు వారు విడివిడిగా చూస్తే ఏదో భర్తాయించవచ్చు కానీ, నట్టింట్లో అందరూ కూర్చుని చూసేవిగా లేవు. మీరు రాత్రి పదింటికల్లా ముసుగు తన్నేస్తారు కాబట్టి మీకు తెలియట్లేదు!"

"మారే కాలంతో విలువలు కూడా మారుతాయి. ఓ తరం వెనకవారు, వేస్తే ముందడుగు వెయ్యాలి, లేదా చూసీ చూడనట్లు వదిలెయ్యాలి! మనవాళ్లకి చదువుమీద ఉన్న శ్రద్ధ నీకు తెలియది కాదు. మంచేదో, చెడేదో తెలుసుకునే వయసూ, జ్ఞానమూ ఉన్నాయి వాళ్లకి. అందుకని అనవసరంగా బెంగపడకు!"

ఆ రాత్రి ఇంటికి తిరిగి వచ్చిన నలుగురూ, రాజశేఖరం సోఫాలో కూర్చుని 'డిస్కవరీ' ఛానెల్ చూస్తూండటం వల్ల లాభం లేదనుకుంటూ లోపలికి పోయి భోజనాలు ముగించి, తమతమ గదుల్లోకి పోయారు. రాజశేఖరం బలవంతంగా నిద్రనాపుకుని రెండు సినిమాలు చూసి రెండింటికి పక్కమీదకు చేరాడు. సుశీల నిద్రమత్తులో పక్కకి దొర్లి చోటిచ్చింది.

"నువ్వు చెప్పిన మాట నిజమే సుమా! అయినా ఆ సినిమాల్లో అప్పుడప్పుడూ తెరమీద అరక్షణం కన్నా తక్కువున్న దృశ్యాల్లోలాగా, గుండెలమీద ఆచ్ఛాదనం లేకుండా నిన్ను చూసి చాలా రోజులైంది సుమీ!" అంటూ మీద చెయ్యి వేశాడు.

సుశీల లేచి కూర్చుంది. " 'ఇద్దరు చాలు మహాప్రభో!' అన్నప్పుడల్లా లక్ష్మీదేవి కలిసొచ్చి లంకంత కొంప కట్టుకున్నావు, నలుగురైదుగురు పిల్లలతో నిండుగా కళకళలాడుతూ ఉండాలి కానీ, లింగులిటుకుమంటూ ఇద్దరితో ఏం బాగుంటుందని మీ అమ్మగారడ్డొచ్చేవారు. ఏదో ఆ సంజయ్ గాంధీ భయం వల్ల మీరు ఆపరేషన్ చేయించుకున్నారు కాబట్టి ఈమాత్రంగా ఉన్నాను. అయినా వెలుగులో శృంగారం జరుపుకునే వయసు కాదు మనది! ఉబలాటపడితే ఉన్న కోరిక్కూడా చావొచ్చు!" సుశీల కాస్త నవ్వుతూ, కాస్త హెచ్చరిస్తూ అంది.

రాజశేఖరం ఆ రాత్రి కాస్త చురుగ్గా ఉన్నాడు. సుశీల కూడా మార్పుని గమనించింది. బుల్లితెర ప్రభావంతో యాంత్రికమైన జీవితాల్లో నవవసంతాన్ని సృష్టించుకోవడంలో తప్పేమీ లేదనిపించింది రాజశేఖరానికి. అదే మాట సిగ్గు మొగ్గలవుతున్న సుశీలతో కూడా అన్నాడు. సుశీలకీ అలాగే అనిపించింది కానీ, పైకి చెప్పలేదు.

రాజశేఖరానికి చిన్నతనం గుర్తొచ్చింది. లంకంత మండువా లోగిలిలో వాళ్ల నాన్నగారిది అయిదుగురన్నదమ్ములతో ఉమ్మడి కుటుంబం. ఆరువందల అడుగుల మరుగు దొడ్డీ, రెండువందల అడుగుల స్నానాల గదీ! భోజనాలకింటిల్లిపాదీ ఒకేసారి కూర్చోగలిగినా, నిత్యావసరాలు తీర్చుకోవడానికీ, స్నానాలు చెయ్యడానికీ నిరంతరప్రయాసగా ఉండేది. మిలట్రీకి వెళ్లి తిరిగొచ్చిన చిన్నాన్న దగ్గరుండి అయిదు సెప్టిక్ మరుగు దొడ్లూ, మూడు స్నానాల గదులూ కట్టించడంతో అందరికీ హాయి అనిపించింది. రెండు స్కూటర్ల సంఖ్య అయిదుకీ, మూడు సైకిళ్ల సంఖ్య ఎనిమిదికీ పెరిగింది.

ఇక్కడ తనింట్లో మటుకేం జరిగిందని? ఆఫీసు వాళ్లిచ్చిన టెలిఫోనుకి కూతుళ్లిద్దరూ గంటల తరబడి అడ్డొస్తూండటం వల్ల మాటపడే సందర్భం వచ్చి, రెండు టెలిఫోన్లు పెట్టించాడు. ఇప్పుడలాగే మరో టీవీకి అవసరమొచ్చింది.

మర్నాడు బయటకు వెళ్లిన రాజశేఖరం పద్నాలుగంగుళాల పోర్టబుల్ కలర్ టివితో ఇంటికి తిరిగొచ్చేసరికి అందరూ విస్తుపోయారు. "నిన్న మీరు నన్నూ, అమ్మనీ ముఖ్యసమయాల్లో టీవీకి ఎలా దూరంగా ఉంచాలో ఆలోచించారు. రెండు పూటలా దేశవిదేశవార్తలూ, డిస్కవరీ ఛానలూ చూడందే నాకు తోచదు. నేనూ, తనూ ఈ చిన్న సెట్టుతో సరిపెట్టుకుంటాం కానీ, చదువులు తగలడకుండా ఆ పెద్ద టీవీ ముందర మీరెలా సర్దుకుంటారో వంతులు వేసుకోండి!" అన్నాడు రాజశేఖరం నవ్వుతూ.

"ఆ చేత్తో ఇంకోటి కూడా కొనిపారేస్తే బాగుండేది కదా, నాన్నా!" అంది వసంత గారాలూ పోతూ.

ఓ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికొచ్చిన రాజశేఖరం తమ గదిలో టీవీ సెట్ కనబడకపోవడంతో సుశీలని పిలిచి ఏమైందని అడిగాడు. "అమ్మాయిలిద్దరూ ఆ సెట్ అంటే ముచ్చటపడుతున్నారు. నాకు మూడు రోజులు బ్రేక్! మీరేమైనా వెర్రివేషాలేస్తారేమోనని, వాళ్ల గదిలో బల్లమీద పెట్టాను!" అంది సుశీల.

"కొంప ముంచావు! వాళ్లు కాలేజీ నుంచి తిరిగి



## అంత గొప్ప పాత్రేం లేదుట!

ఇష్టమైనవి: ఓ యువతి చిరునవ్వూ, ఆమె కళ్లూ.

ఇష్టం లేనివి: వాగుడుకాయలూ, ఆడంబరాలూ.

గుర్తుండే విషయాలు: నా చిన్ననాటి సంవత్సరాలూ, నా పెళ్లయిన తొలి రెండు నెలలూ.

జీవనవేదాంతం: మాటలకన్నా చేతలెక్కువ చెబుతాయి.

దొంగైతే?: అమితాభ్‌బచ్చన్‌గారి పొడుగూ, కంఠస్వరం, నసీరుద్దీన్ షాగారి ప్రతిభా దొంగిలించేస్తా!

మళ్లీ పుడితే?: రాబర్ట్ డీ నీరోగా పుడతా!

రాత్రిపూట చేయాలనుకునేది: మిత్రులతో కలిసి ముంబయి నగరవీథుల్లో సంచారం.

అలర్జీలు: సీ ఫుడ్స్, అదేపనిగా అతుక్కుపోయేవాళ్లను!

భయం కలిగేది?: ఎత్తయిన ప్రదేశాలూ, ట్రాఫిక్ జాములూ.

తరచుగా వచ్చే కల: అత్యంత విషపూరితసర్పాలు నన్ను చుట్టుముట్టి వుండటం!

చెయ్యాలనుకున్న గొప్ప పాత్ర?: అంత గొప్ప పాత్రేదీ లేదు!

అవండీ మనోజ్ బాజ్‌పాయిగారి అభిప్రాయాలు!

రాకముందు, ఇప్పుడే, వెంటనే దాన్ని మన గదిలోకి తీసుకొచ్చేయ్! లేకపోతే నేను చూసేది 'డిస్కవరీ' ఛానెల్ కాదనీ, మనిద్దరమూ ఒకరి నొకరు 'రీ డిస్కవరీ' చేసుకునేందుకు అర్ధరాత్రి సినిమాలు చూస్తున్నామనీ పసిగట్టేస్తారు!" రాజారావు అరిచినంత పని చేశాడు.

కూతుళ్ల గదిలోంచి టివి సెట్ తిరిగి తమ గదిలోకి తీసుకురావడానికి సుశీల పరుగెత్తింది. ■